


# నవభూమి వరంగల్

అనుబంధం

07 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## కన్నుల పండువగా సీతారాముల కల్యాణంలో

# పాల్గొన్న కడియం శ్రీహరి

◆ మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**స్టేషన్ ఘన్పూర్,నవభూమి, ఏప్రిల్ 06** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించు కొని స్టేషన్ ఘనపూర్ మండలంలోనీ తాటికొండ గ్రామం గుట్టపైవెలసిన శ్రీసీతా రామచంద్రస్వామిదేవస్థానంలో, చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలోనీ సీతా రామాలయంలో ఆదివారం రోజున కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా సీతా రాముల కళ్యాణ మహోత్సవం అర్చకులు ఘనంగా నిర్వహించారు.శ్రీసీతరామచంద్ర స్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .సీతా రాములకు పట్టువస్త్రాలను సమర్పించి కల్యాణవేడుకలోపాల్గొన్నారు. ఈసందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతా రాముల కల్యాణ వేడుకను తిలకించారు. అనంతరం సీతాసమేతుడైన శ్రీరామచంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సీతా రాముల కళ్యాణాన్ని విక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. దింతో నియోజక వర్గ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ, శ్రీసీతారామచంద్రస్వామి ప్రజలందరూసుఖసంతో షాలతో ఉండేలా, పాడిపంటలతోవర్ధిల్లాలని కోరడంజరిగిందని ఆన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్, తాటికొండ, నష్కల్ దేవ స్థానంల చైర్మన్లు పండుగ భద్రయ్య, కోరు కొప్పుల హరికిష న్ గౌడ్, మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్రెడ్డి, అర్చకులు జీడికంటి వరుణా చార్యులు,సౌమిత్రిలక్ష్మణాచార్యులు,నాయకులు రాపోలు మధుసూధన్ రెడ్డి, బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఎడమ కట్టమల్లు,ఐలోనిసుధాకర్,పోకలనారాయణ పాశం సురేష్,వెంకటేశ్వర్లు రాజిరెడ్డి,బూరు నరేందర్,నాగరబోయిన శ్రీరాములు, మార పాక నాగరాజు, చారి, యాదగిరి,స్వామి, మారపాక వసంత్, రాజు, సతీష్, రాజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ

# సీతా రాముల కళ్యాణం



**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం రోజున సాయంత్రం శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.రెండు రోజుల వేడుక లలో బాగంగా శనివారం ఉదయం పాల పోరుక పచ్చని పందిరి తో ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం సాయంత్రం కళ్యాణ మహోత్సవం తో ముగిశాయి.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేకాలు,హెూమాలు,ఎదుర్కోలు నిర్వహించి అనంతరం శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు.గారెపల్లి గ్రామానికి చెందిన కామిడి పద్మ – శ్రీనివాస్ దంపతులు పుస్తే మట్టెలు,పట్టు వస్త్రాలు సమర్పించ గా,ఎలుగం సత్యనారాయణ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.గ్రామస్థుల సహాయ సహకారాలతో కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.శనివారం,ఆదివారం రోజున ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో గ్రామస్థుల సహాయంతో అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ కళ్యాణ మహోత్సవానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,హనుమాన్ స్వాములు,భక్తులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.



# సేవా భావంతో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



# హనుమాన్ స్వాములకు పండ్లు,వాటర్ పంపిణీ

### కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్



**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**శ్రీ రామ నవమి సందర్భంగా మహారాష్ట్ర లోని సిరువంచ ప్రాంతానికి చెందిన ఆంజనేయ స్వాముల బృందం ఆదివారం రోజున కొండగట్టు కు పాదయాత్ర ప్రారంభించారు.స్వాముల యాత్రలో భాగంగా ఆదివారం రోజు ఉదయం కాటారం కు చేరుకున్న స్వాములకు మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్ పండ్లు,వాటర్ బాటల్స్,అల్పాహారం కు కావలిసిన ముడి సరుకుల కోసం నగదును స్వాములకు అందజేశారు.ఈ సందర్భంగా నాయని శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా కాటారం ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ పవిత్ర మైన ఈ శ్రీ రామనవమి రోజున ఆంజనేయ స్వాములను కలవడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్,చిలువేరి రూపేష్,దుర్గ రావు,రామ్, పంతకాని సదువలి,ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు

### ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రం లోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వచ్చి రిబ్బన్ కట్ చేసి చలి వేంద్రాన్ని ప్రారంభించాడు.అలాగే దేవస్థానం అర్చకులు తిరునగిరి నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది చింతల వెంకటేశ్వర్లు,అవినాష్,చింతకింది రాజు, చేకూర్తి సందీప్ తదితర సభ్యులు పాల్గొన్నారు.






### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

# సామాజిక న్యాయానికి ప్రతీక ఎమ్మెల్యే





### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 05** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రముఖ సంక్షేమ పథకాలలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 42 మంది లబ్ధిదారులకు రూ. 42,00,672 విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మరో 19 మంది లబ్ధిదారులకు రూ. 7,34,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారాబంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు.పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈసందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవాభావంతో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

◆ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 06** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య స్పందించి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా..మృతుడు గాయల మధు కుటుంబానికి:మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన గాయల మధు అనారోగ్యంతో గత నెల 25 తేదీన మృతి చెందగా,బాధిత కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం మధు కుటుంబ సభ్యులను పరామర్శించి,50 కిలోల బియ్యం అందించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య రాజేశ్వరి, అక్కలు బావలు ఎర్ర యాకయ్య , యాకమ్మ , మచ్చ నాగయ్య, మంజుల, గుగ్గిళ్ళ ఆనంద్, కవిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్,కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం, కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, గాయాల ఎల్లయ్య, ఎడవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతా రాముల కల్యాణోత్సవం

**మంగపేట, ఏప్రిల్ 06(నవభూమి):**మంగపేట మండలం కమలాపురంగ్రామంలోని శ్రీ సీతరామ చంద్ర స్వామి ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా ఆదివారం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శ్రీరామ నవమి సందర్భంగా ఇలా వైకుంఠాన్ని తలపించింది. రాములవారి కల్యాణ వేడుకతో పులకరించిపోయింది. భక్తుల జయజయధ్వానాల మధ్య జగదభిరాముడి కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. పెళ్లికూతురిగా ముస్తాబైన సీతమ్మ తల్లి మెడలో.. రాములవారు మంగళసూత్రధారని ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు, వంశీ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు సీతాళం(బెల్లంపానకం),ప్రసాదాలు, అన్న ప్రసాదం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అలయకమిటి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

## కళ్యాణంలో పాల్గొన్న ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వారి కుటుంబ సభ్యులు





**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని తన స్వస్థలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తన సోదరుడైన దుద్దిళ్ల శ్రీను బాబు తో కలిసి పాల్గొని కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు.ముందుగా మంత్రి శ్రీధర్ బాబు స్వామి వారి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.అనంతరం అర్చకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడైన దుద్దిళ్ల శ్రీనుబాబు కు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజలందరిపై శ్రీ సీతారాముల కృప కటాక్షాలు ఉండాలంటూ రాష్ట్రం దేశం సుభిక్షం ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని శ్రీ సీతా రాముల స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ,గణేష్ శర్మ లు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి మహ అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ధన్వాడ గ్రామ ప్రజలు,పరిసర ప్రాంతాల భక్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి

## బీఆర్ఎస్ నేత మాజీమంత్రి

## ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 06** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాటిమీది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్స వానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, పట్టణా అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి, జిల్లా, మండలం పట్టణ, గ్రామ నాయకులు సోషల్ మీడియా, యూత్ నాయకులు పాల్గొన్నారు.





## మండల వ్యాప్తంగా ఘనంగా

# శ్రీ రామనవమి వేడుకలు

- అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు,గ్రామ ప్రజలు
- దన్వాడ కళ్యాణం లో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



















**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఆదివారం రోజున పలు గ్రామాలలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శనివారం నుండే ప్రారంభమైన వేడుకలలో శనివారం ఉదయం పాల పొరుక, పచ్చని పందిరి కార్యక్రమంతో ప్రారంభమైన వేడుకలు స్వామి వారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, పంచాభిషేకాలు, అభిషేకాలు, ఎదుర్కోలు,ఆదివారం రోజున ఉదయం శ్రీ సీతా రాముల ఉత్సవ మూర్తుల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు.గ్రామాలలో పలువురు శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. వివరాల్లోకి వెళితే దన్వాడ గ్రామంలోని శ్రీ దత్తా త్రేయ స్వామి దేవాలయంలో ఆలయ పూజారులు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ,గణేష్ శర్మ ల ఆద్వర్యం లో కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణం లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కుటుంబ సభ్యులతో పాటు పాల్గొని స్వామి వారిని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతా రాముల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ పూజారులు ఘనంగా సన్మానం చేశారు.అలాగే కాటారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ ప్రధాన అర్చకులు నిఖిల్ శర్మ,ఆలయ కమిటీ ఆద్వర్యంలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.బొళ్ళం సతీష్,మద్ది సూర్య నారాయణ దంపతులు కళ్యాణం పై కూర్చోగా ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు చేసారు.గూడూరు గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో వేద పండితులు మాడుగుల నాగరాజు శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ బొద్దుల సదాశివ్, కమిటీ సభ్యుల ఆద్వర్యంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణం ను ఘనంగా జరుపుకున్నారు.వచ్చిన భక్తులకు ఆలయ పూజారి నాగరాజు శర్మ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆద్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం ఆలయపూజారులు నరహరి శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామస్థుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే బొప్పారం గ్రామంలోని రామాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల రామాచర్యులు, ఆలయ వ్యవస్థాపకులు ఊర నందకిషార్,ఊర నందగోపాల్ దంపతుల ఆద్వర్యంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం రోజున శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ధామెతకుంట,చింతకాని,బయ్యారం గ్రామాలలో కూడా శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవాలలో వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు గ్రామస్థుల సహాయంతో అన్న ప్రసాద వితరణ చేసారు.అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు,హనుమాన్ స్వాములు,హనుమాన్ భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు,భజన భక్తులు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీడి ఆలయ ఈఓ,యంఆర్ఓలపై పుస్కూరి సీరియస్

## పాలకుర్తి మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 06** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని అత్యంత పురాతనమైన ,ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయాన్ని బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ సహకారంతో మరో భద్రాద్రిగా తీర్చిదిద్దిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు శ్రీరామనవమి సందర్భంగా,శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ఆహ్వానించకపోవడంతో పాలకుర్తి మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు ఆలయ ఈవో, ఎమ్మార్వోతో వాగ్వివాదించి సీరియస్ అయ్యారు.ఈ కార్యక్రమంలో జాటోత్ మహేందర్ నాయక్, వెంకట్ నాయక్,నాగరాజు నాయక్, లకావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాటారంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మంత్రి సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు సోమవారం రోజున గారెపల్లి, కాటారం గ్రామాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపాడు.తేదీ. 07/04/2025 సోమవారం రోజున ఉదయం 9:00 గంటలకు కాటారం,గారెపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, పాదయాత్ర చేయడం జరుగుతుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దద్దిల్ల శ్రీనుబాబు కూడా పాల్గొనటం జరుగు తుందని తెలియజేశాడు.కావునా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్,మైనార్టీ సెల్, బీసీ సెల్,అనుబంధ సంఘాల నాయకులు కార్య కర్తలు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేశాడు.

# బాలాజీ నగర్లో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 6** పట్టణంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీసీతారాముల కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. పూజారి ప్రసాద్ శర్మ ఈవేడుక కార్యాన్ని శ్రీరాముని గొప్పతనాన్ని వివరించి కన్నుల పండుగగా నిర్వహించారు. ఈపూజా కార్య క్రమంలో లగిశెట్టి పద్మావతి-కృష్ణమూర్తి ,దూడల శోభారాణి-రమేష్, బెలిదె స్వప్న- శ్రీధర్ గుప్తా,మోటె రేణుక -శ్రీనివాస్ ,దోసపా టి శ్రీలక్ష్మి -శ్రీనివాస్, గౌరిగె శోభన-సంతోష్ దంపతులు కూర్చున్నారు. శ్రీరేణుక ఎల్లమ్మగుడి నిర్మాణదాత మెరుగు సుధాకర్ సుజాతదంపతులు ఈకార్యక్రమాన్ని తిల కించారు.అనంతరం వెయ్యిమంది భక్తులకు అన్నప్రసాదాలను అందించారు.ఈకార్య క్రమంలో నిర్వాహకులు దూడల రమేష్, శ్రీధర్ గుప్తా ,మోటె శ్రీనివాస్, దోసపాటి శ్రీనివాస్, పెండ్లి సత్తిరెడ్డి ,పిట్టల గణేష్ , ఎనగందుల సత్యనారాయణ,గొల్లపల్లి వెంకటరత్నం, సూడి సత్యనారాయణ, గోరిగె అయిలయ్య ,నర్మెట కృష్ణ, మాదారం సత్యనారాయణ, ,మంగ శంకర్ ,నరసింహా రావు, దూడల శోభారాణి, బొడ్డు లక్ష్మి, దోసపాటి శ్రీలక్ష్మి, లోనే మంజుల, కల్పన, రేణుక, భాగ్యలక్ష్మి, టి. విజయ, మంగ మమత, సునీత, ఆలేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## 'పద్య సారస్వత పీఠం' ఆధ్వర్యంలో

# గారెపల్లి వాసికి చిరు సత్కారం

◆ 'పద్య మే కవిత్వం' అనే శీర్షికకు ఎంపికైన గడ్డం లక్ష్మయ్య





**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**హైదరాబాద్ అశోక్ నగర్ కల్చరల్ సెంటర్ లో శనివారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తెలుగు పద్యకవులచే వ్రాయబడిన 'పద్య వైభవం' సంకలన గ్రంథంలో జయశంకర్ సారస్వత సమితి వ్యవస్థాపకులు గడ్డం లక్ష్మయ్య వ్రాసిన 'పద్య మే కవిత్వం' అనే శీర్షిక ద్వారా 'పంచ పద్య రత్నాలు' పద్య సాహిత్యం 'పద్య వైభవం' గ్రంథంలో ముద్రించబడడంతో,హైదరాబాద్ 'పద్య సారస్వత పీఠం' ఆధ్వర్యంలో గారెపల్లి గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య కు ఘనంగా సన్మానం చేశారు.ఇట్టి పద్య వైభవం గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో అష్టావధాని అవుసుల భానుప్రకాశ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్య లు కసిరెడ్డి వేంకటరెడ్డి,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరి శంకర్,సిద్దిపేట విశ్రాంత ఉపన్యాసకులు శ్రీ వేలేటి మృత్యుంజయ శర్మ,పూర్వ రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, అష్టావధాని మరుమాముల దత్తత్రేయశర్మ,డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజు,తదితర రాష్ట్ర స్థాయి ప్రసిద్ధిపొందిన కవులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మయ్య విశ్వావసు ఉగాది పద్య కవితాగానం సభికులను మంత్ర ముగ్ధలను చేసింది.'పద్య వైభవం' గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగు ఇరు రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన సమకాలీన పద్య కవులు 200 మందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని జయ ప్రదం చేసారు.గతంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తెలుగు పద్య కవుల సంకలన గ్రంథమైన 'పద్య ప్రభంజనం' గ్రంథంలో కూడా గడ్డం లక్ష్మయ్య భాగస్వామ్యం ఉంది.త్రిలింగ దేశం,తెలుగు భాషా వ్యుత్పత్తి కి నాంది యైన తెలంగాణ లోనే ప్రసిద్ధి పొందిన కాళేశ్వరం ప్రాంత తెలుగు భాషా, సాహితీ వేత్తగా అభినందింపబడి,సత్కరించిన సందర్భంగా 'జయశంకర్ సారస్వత సమితి' పక్షాన కార్యక్రమం లో పాల్గొన్న అతిథులందరికి గడ్డం లక్ష్మయ్య ధన్యవాదాలు తెలియజేసారు.

# ఉన్నది పాయే,ఉంచుకున్నది పాయే

◆ అయోమయంలో కొత్త రేషన్ కార్డ్ దరఖాస్తు దారులు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 06** జనగామ జిల్లా పాలకుర్తి మండల స్థాయిలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు పరేషాన్ లో పడ్డారు.మొన్న వచ్చిన ప్రజాపాలన గ్రామసభల్లో కొత్తగా పెళ్లి చేసుకున్నా వారి పేర్లు రేషన్ కార్డ్ లిస్టులో రావడంతో, తల్లిదండ్రులతో రేషన్ కార్డ్ లో ఉన్న పేర్లను తొలగించుకున్నామని,వచ్చేది పాయే.. కొత్త రేషన్ కార్డులు ఇచ్చేది ఎప్పుడో అన్నచందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల స్థాయిలోనే ఉన్న రేషన్ కార్డులోని పేర్లను తొలగించుకొని కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వేల సంఖ్యలో ఉన్నారు.ఒక మండల పరిధిలోని వందల క్వింటాళ్ల బియ్యం నిరుపేదలకు అందకుండా పోయింది. ఒక్కో దరఖాస్తుదారుడు ఇద్దరు, ముగ్గురు పేర్లను డిలీట్ చేయించుకున్నారు.ఈ పరిస్థితి ఈ విధంగా ఉంటే గత నెల ఈ నెల బియ్యాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజీవ్ యువ వికాసానికి కూడా దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.ఉన్న పేర్లను తొలగించుకొని కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని, నష్టపోయిన బియ్యాన్ని కూడా ఇవ్వాలని పేదలు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చిల్పూర్ దేవస్థానంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఆలయ చైర్మన్

## చిల్పూర్ దేవస్థాన ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి, ఏప్రిల్ 06** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో ఆదివారం రోజున శ్రీ రామనవమి పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వరస్వామివారు శ్రీరామచంద్రస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిస్థారు. ఈసందర్భంగా అర్చకులు సీతారాముల కళ్యాణోత్సవ%శీ% అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాములవారి కళ్యాణాన్ని తిలకించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్రావు,ఆలయధర్మకర్తల మండలిసభ్యులు గణగోని రమేశ్,తాళ్ళపల్లి బిక్షపతి, వేముల వెంకటేశ్వర్లు,గోలీ.రాజశేఖర్, రాజయ్య,భూక్య శ్రీను,ఎడమ.అశోక్ ,కార్యనిర్వాహణ ఆధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది.ఈకార్యక్రమంలో జూనియర్అసిస్టెంట్ కె మోహన్ ఆర్చకులు బి రవీందర్ శర్మ ,సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయసిబ్బంది పాల్గొన్నారు.దాతలు స్వామిరి రామావతార ఆభరణాలిచ్చిన దాత పూతకనూరి సతీష్ కుమార్,పుష్పలత,వరిగిన శ్రీధర్, గరికపాటి అనిరుద్,పుష్పాలంకరణదాతలు తిరుమణి కిషన్ పటేల్ స్రవంతి,వడప్పు బెల్లంపానకం దాతలు గుళ్ళపెల్లి శ్రీనివాస్ భవాని, రాయ పోలు చంద్రశేఖర్ చంద్రకళ,జల ప్రసాదం దాత గొల్లపల్లి సారయ్య - స్వర్ణలత వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



## అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన బోళ్ల వెంకటమ్మ గారి భర్త ఉప్పలయ్య శనివారం రోజున సాయంత్రం యాక్సిడెంట్ లో మృతి చెందగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున సాయంత్రం నివాళు లర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, గంట దేవదాసు,చీమల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించిన బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి

**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మండల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా బీజేపీ పార్టీ నాయకులు మాట్లాడుతూ...నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చాటుకుంటుందని అన్నారు.మంథని నియోజక వర్గంలో అన్ని మండలాల గ్రామాలలో బీజేపీ పార్టీ కి అభ్యర్థులు ఉన్నారని అన్ని మండలాల ఎంపీపీ లు,జడ్పీటీసీ లు,ఎంపీటీసీ లు,సర్పంచులు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భారతదేశాన్ని శక్తి వంతమైన దేశంగా తీర్చి దిద్దడం,భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడమే బీజేపీ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్,బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి,ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి,బొమ్మన భాస్కర్ రెడ్డి,బండం మల్లారెడ్డి,బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





### సంఘ సేవకులు, ప్రిన్సిపాల్ అంజయ్య

# మృతికి పలువురి సంతాపం

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 6** ఏ బి.వి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొలి ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ జనగామ చార్టర్ కార్యదర్శి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కాసం అంజయ్య (82) ఆదివారం ఉదయం గం. 8.30 ని. లకు మృతి చెందారు. కొద్దీ రోజులుగా అశ్వాస్తతో ఉన్న వారు ఏప్రిల్ 6 ఉదయం హైదరాబాద్లోనీ ప్రయివేట్ ఆసుపత్రిలో తుదిశ్వాసను విడిచారు. ఆయన పార్తివ దేహాన్ని మధ్యాహ్నం 12.00 గం. ల వరకు జనగామ గీతానగర్లోని వారి స్వగృహం తీసుకువచ్చారు.మృతి విషయాన్ని తెలుసుకున్న లయన్స్ ప్రముఖులు పూర్వ ఇంటరనేషనల్ డైరెక్టర్ రుమాల్ల సునీల్ కుమార్, మల్టిపుల్ కౌన్సిల్ మాజీ చైర్మన్లు ఎం. విద్యాసాగర్ రెడ్డి, తీగల మోహన్ రావు,స్థానికంగా ఉన్న పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, పలువురు లయన్ నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగాశ్రద్ధాంజలిఘటించారు.1943 ఫిబ్రవరి 3 న జన్మించిన అంజయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా వాణిజ్య శాస్రంలో పట్టభద్రులయ్యారు. 1966లో అసిస్టెంట్ లెక్చరర్గా వరంగల్ చందా కాంతయ్య మెమోరియల్కళాశాలలో అధ్యాపక వృత్తి నారంభించి, కళాశాల ప్రిన్సిపాల్గా ఎదిగారు. అనంతర కాలంలో జనగాంలో ఏ బి వి డిగ్రీ కళాశాల ప్రారంభ కాలంలో జన్మభూమి మమకారంతో కళాశాల ప్రిన్సిపాల్గా భాధ్యతలు చేపట్టి దాని ఉన్నతికి 2001లో పదవీ విరమణ చేసే వరకూ ఎనలేనిసేవలుచేశారు.లయన్స్ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవాసంస్థ 1976 జనగామలో స్థాపన జరిగిన సమయంలో లయన్స్ క్లబ్ జనగామ వ్యవస్థపాక కార్య దర్శిగాప్రస్థానంప్రారంభించిఅనేకబాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి 1989లో జిల్లా గవర్నర్పదవినదిష్టించారు.ఉమ్మడివరంగల్ జిల్లాలో లయనిజం వ్యాప్తికి శ్రీకారం చుట్టిన అంజయ్య మార్గదర్శనంలో అనేక క్లబ్లు విస్త రించారు.హిందీ ప్రేమి మండలి అధ్యక్షునిగా అవొపా సంస్థ అధ్యక్షునిగా ఆయా సంస్థల్లో విశేష రీతిలో పని చేసి ఆవోపా సంస్థ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై సంస్థ అభివృద్ధికి కృషి చేశారు. జనగామ పట్టణ ప్రముఖునిగా అన్ని వర్గాలతో మమేకమై ఉండే అంజయ్య మృతి తీరని లోటు అని పట్టణ ప్రముఖులు పలువురువిచారంవ్యక్తంచేశారు. సాయంత్రం 4.30 గం. లకు అంజయ్య అంతిమ యాత్ర బయలుదేరి నెహ్రు పార్క్ వద్ద గల లయన్స్ హిందూ స్మశాన వాటికలో అంత్య క్రియలు నిర్వహించారు.వృత్తిగా విద్యారంగంలో, ప్రవృతిగా లయన్స్ సంస్థ వేదికగా సేవా రంగంలో విశేషరీతిలోకృషిచేసినఅంజయ్య సేవానిరతి, కార్యదక్షతలను గుర్తు చేస్తూ విద్యారంగ ప్రముఖులు, లయన్స్, అవొపా సంస్థల ప్రముఖులు నివాళులర్పించారు.దివంగత అంజయ్యకు ముగ్గురు సోదరులు విజయకుమార్,వినోద్కుమార్, రవికుమార్లు కాగా విజయకుమారు కుమారుడు సుకేష్ కుమార్ కర్మను ఆచరించారు.అంతిమ యాత్రలో పాల్గొని నివాలులర్పించిన వారిలో కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వంగాల గోపాల్ రెడ్డి, పూర్వ ఆచార్యులు టి. సుధాకర్ రెడ్డి, రమణయ్య, శంకరయ్య, లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, గవర్నర్ ఎలెక్ట్ డా. చంద్రశేఖర్ ఆర్య, వైస్ జిల్లా గవర్నర్లు ఎన్. సుధాకర్ రెడ్డి, పి. హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు కె. గోవింద్ రాజ్, ఎందుకు. వెంకటేశ్వర రావు, కె. సి. జాన్ బన్నీ, ముచ్చ రాజి



రెడ్డి, టి. లక్ష్మి నరసింహ రావు, డా. కె. రాజేందర్ రెడ్డి, లయన్స్ నాయకులు వజ్రపు సత్యనారాయణ, డా. ఆర్. ది. చారి, ఇ. ప్రతాప్ రెడ్డి, అల్లాడి ఈశ్వర్ రావు, ప్రభాకర్ రావు, కుర్రేముల యాదగిరి, నాగబండి రవీందర్, డా. సి హెచ్. రాజమౌళి, చంద్రగిరి శ్రీనివాస్, ప్రసాద్, రామిని శ్రీనివాసులు, మారం లక్ష్మయ్య, చందుపట్ల రవీందర్ రెడ్డి, కలువల భాస్కర్ రెడ్డి, పి. జయహరి, పి. లక్ష్మి నర్సయ్య, డా. కిరణ్ కుమార్, జి. ప్రమోద్ కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, జైన రమేశ్, మహమ్మద్ అబ్దుల్ రహమాన్, మాజీద్ ఆఫ్సర్, వై. సంజీవరెడ్డి, ఉప్పలయ్య, డా. పి. నాగేశ్వర్ రావు, గాదె నర్సింహులు, మర్యాల అశోక్, తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ◆ వివిధ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ
- ◆ పాల్గొన్న కాంగ్రెస్పార్టీ జిల్లా కార్యదర్శి తూడి భాస్కర్రెడ్డి

**మహాముత్తారం ఏప్రిల్ 6 నవభూమి:** మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామపంచాయతీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూడి భాస్కర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, సీనియర్ నాయకులు సుధాటి సుగుణాకర్ రావులు కలసి రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. దొబ్బలపాడు, దౌత్ పల్లి గ్రామాల్లో మహాముత్తారం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్ రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ధనికులతోపాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి గారికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్లగూడెం మాజీ ఎంపీటీసీ వావిళ్ళ పాపయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నవరామ్ నాయక్, ఠాగూర్, రవీందర్, వెన్నపురెడ్డి సాంబశివరెడ్డి, భరత్ సోమ నాయక్, హాట్కర్ శంకర్ నాయక్, తడాన్ల దుర్గయ్య, అజ్మీర కరుణాకర్, అజ్మీర రమేష్, లావుడ్య సురేందర్, బాపు, పాల్గొన్నారు.





# కార్మికోద్యమ నేత బిటి రణదివే స్ఫూర్తితో వ్యతిరేక చట్టాలరద్దుకు ఉద్యమించాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**స్టేషన్ ఘనపూర్ నవభూమి ఏప్రియల్ 6**కార్మికొద్యమ నేత బిటి రణదివే స్ఫూర్తితో వ్యతిరేక చట్టాల రద్దుకు ఉద్యమించాలని సీఐటియు జిల్లా అధ్యక్షులు రాపాక.రాజు పిలుపునిచ్చారు.కార్మికోద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బి టి రణదీవే 35వ వర్ధంతి కార్యక్రమాన్ని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన%శీ%గా నిర్వహించారు. నియోజక వర్గ కేంద్రంలో సిఐటియు వ్యవ స్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి సిఐటియు జిల్లా,పట్టణనాయకులు ఘనంగానివాళుల ర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన బిటి రణదీవే 35వ వర్ధంతి సభ కార్యక్రమానికి నీల.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ముఖ్యఅతిదిగా పాల్గొనిమాట్లాడారు..నాటి బ్రిటిష్సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే చారిత్రాత్మక కార్మిక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హక్కులను చట్టాలను సాధించిన మహనీయుడు బిటి రణదీవని అన్నారు స్వాతంత్ర అనంతరం ఈదేశంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే ట్రేడ్ యూనియన్ ఉండాలని సిఐటియు వ్యవస్థాపకుల్లో కీలక పాత్రపోషించి మరణించేంతవరకు కార్మికుల కోసం అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించి వారికి అండగా నిలిచిన కార్మిక బంధువు కామ్రేడ్ రణదీవే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కార్మికులను సంఘటితం చేయాలని కోరారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు మే 24 సార్వత్రిక సమ్మె పిలుపు నిస్తున్నా యని కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయించుకోవాల్సిన అవసరం ఉందని బిటి రణధీర్ స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారుఈకార్యక్రమంలోసిఐటియు మండల పట్టణ నాయకులు బోస్ రాజేంద్ర ప్రసాద్ గుర్రం లాజర్ కుంభం రాజు పూర్ణ చందర్ చిరంజీవి అనిల్ ప్రమోద్ సారయ్య గిరవేణి రాజు వెంకటస్వామి విజయ్ గజేందర్ బక్కయ్య తదితరులుపాల్గొన్నారు

# వాల్మీడి సీతారాముల కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 06** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని సీతారాముల కళ్యాణ మహొత్సవానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి,రాముల వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి, సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు.కళ్యాణ మహొత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా తిలకించారు.ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ జై హనుమాన్ భక్తి సంకీర్తనలతో మారుమోగింది.ఈ కార్యక్రమంలో, స్టేషన్గన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న, ఆలయ ఈవో మోహన్ బాబు, ఎమ్మార్వో పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, పాలక మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం







**మహోముత్తారం ఏప్రిల్ 6 నవభూమి:** మహోముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవం ఘనంగా నిర్వహించారు. బోర్లగూడెం గ్రామంలో అశేష జన సమూహం మధ్య సీతారామచంద్రస్వాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీతారామచంద్రస్వామి, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను గ్రామ దాతలు అయిన సురెడ్డి నరసింహారెడ్డి, గంట కొండాల్ రెడ్డి, తూడి భాస్కర్ రెడ్డి, సుధాటి బాపు రావులు కలసి విగ్రహాలను ప్రధానం చేయగా, సీతమ్మవారికి పుస్తే మట్టెలు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ లు ప్రధానం చేసి సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా మహోముత్తారం, నిమ్మగూడెం, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు, ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# వల్మీడి శ్రీ సీతారాముల కల్యాణం వేళా అపశృతి

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 06** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో జరుగుతున్న సీతారాములా కళ్యాణ మహొత్సవంలో ఆపశ్రుతి..టెంటు కింద భక్తులు అన్నం తింటుండగా గాలి దుమరం..టెంట్లు కూలి ముగ్గురు భక్తులకు తీవ్ర గాయాలు.భోజనం చేస్తుండగా ప్లేటు వదిలీ పరుగులు.గాయపడ్డావారిలో వృద్దురాలు వసూరి మారమ్మ, చిన్నారి మారేపెల్లి మనుశ్రీ, మహిళ ఫైలి సంధ్య రాణీ ఉన్నారు.

# గూడూరులో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**కాటారం,ఏప్రిల్ 6 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం రోజున ఉదయం శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు రోజుల వేడుకలలో బాగంగా శనివారం ఉదయం పాల పోరుక పచ్చని పందిరితో ప్రారంభ మైన ఉత్సవాలు ఆదివారం సాయంత్రం కళ్యాణ మహొత్సవంతో ముగిశాయి.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేకాలు,హెూమాలు, ఎదుర్కోలు నిర్వహించి అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవాన్ని వేద పండితులు మాడుగుల నాగరాజు శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ కమిటీ అధ్యక్షుడు బొద్దు ల సదాశివ్, కమిటీ సభ్యుల ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు.గ్రామస్థుల సహాయంతో కళ్యాణ మహొత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.శనివారం,ఆదివారం రోజున ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో గ్రామస్థు ల సహాయంతో అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ కళ్యాణ మహొత్సవానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,హనుమాన్ స్వాములు,భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మలహర్ రావు/మహోముత్తారం ఏప్రిల్ 6 నవభూమి:** మలహర్ రావు మండలంలో బీజేపీ పార్టీ ఆవిర్బవా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ మరియు అసెంబ్లీ కన్వీనర్ మాల్క మోహన్ రావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. అనంతరం వారు పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు మరియు బీజేపీ పార్టీని ఆదరిస్తున్న ప్రజానీకానికి పార్టీ ఆవిర్బవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో రెండు ఎంపీ సీట్ల నుండి మొదలైన పార్టీ ప్రస్థానం ఈ రోజు 303 వరకు చేరుకుందన్నారు. అంటే దానికి కారణం కార్యకర్తలు మరియు పార్టీ వ్యవస్థాపకులు, అగ్రనాయకుల కృషియే కారణమన్నారు . ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో అధికారం ఛేజిక్కించుకునే విదంగా ప్రతి కార్యకర్త వార్డ్ మెంబర్ గా, సర్పంచ్ గా, ఎంపీటీసీ గా,జడ్పీటీసీ గా పోటీచేసి ప్రజాసమస్యల మీద పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# ముగిసిన జిల్లా స్థాయి అండర్ - 19 చదరంగం ఎంపిక పోటీలు



**హనుమకొండ నవభూమి :** వరంగల్ జిల్లా చదరంగ సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -19 ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చదరంగ ఎంపిక పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి టిటిడి మేనేజర్ రఘువీర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు.బాలుర విభాగం నుంచి రిత్విక్ గందు మొదటి స్థానంలో, రెండవ స్థానంలో సాయి జ్యోతి బొల్లం, మూడో స్థానంలో అక్షయ్ కుమార్ వి, నాలుగో స్థానంలో చకిలం చరణ్ రాజ్, బాలికల విభాగంలో మొదటి స్థానంలో తోట జాన్సి, రెండవ స్థానంలో దీపిక బొమ్మిడిని, మూడవ స్థానంలో వర్షిత పటూరి, మూడవ స్థానంలో క్తైరం కొండ సహస్ర, నాలుగో స్థానంలో నగస్వరం కోమలి ఎంపికయ్యారన్నారు. గెలుపొందిన విజేతలు మంచిర్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో వరంగల్ జిల్లా తరపున ప్రాతినిధ్య వహిస్తారని నిర్వహణ కార్యదర్శి కన్న తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ శ్రీనివాస్ సీహెచ్, ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

# వేయిస్తంభాల దేవాలయంలో వైభవంగా రాములోరి కళ్యాణం

**హనుమకొండ నవభూమి :** చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో శ్రీరామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాములోకి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. 9 రోజులుగా నిర్వర్తిస్తున్న బ్రహ్మోత్సవాల ముగింపువేల కలుష ఉద్వాసనచేసి సీతారామచంద్రస్వామివార్లను ప్రత్యేక వేదిపై ప్రతిష్ఠించి యాగశాలలో విశ్వక్సేన నవగ్రహ శ్రీసూక్తపురుషసూక్త జయాధి మహాసుదర్శన హెూమం, పూర్ణాతి నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ప్రముఖ న్యాయవాది రవీందర్‌నాథ్- వసంత దంపతులు ఉభయదాలుగా రామునిపక్షాన ఒక దంపతులు సీతమ్మపక్షాన ఇంకో దంపతులు ఉభయులుగా వ్యవహరించి సీతారామ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా గుడిమెళ్ల విజయకుమారాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణక్రతువు నిర్వహించారు.కంకణధారణ యజ్ఞోపవిత్రధారణ, జిలకర బెల్లం, పాదప్రక్షాలన మహాసంకల్పయుక్తంగా, మంత్రోక్తంగా మాంగళ్యధారణ మాంగళ్యం తంతునేనంటు రామునికి సమర్పించి సీతమ్మ మెడలో మాంగళ్యధారణ గావించారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం 5 వేల మంది భక్తులకు వడపప్పు, బెల్లం పానకం మహాప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో డి.అనిల్‌కుమార్ భక్తులందరికీ చల్లని తాగునీరు అందించారు. వైదిక కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, పి.సందీప్‌శర్మ, ప్రణవ్, శ్రవణ్‌కుమారాచార్యులు నిర్వర్తించారు. అనంతరం నాగవెల్లి సదస్యం బ్రాహ్మణ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులి రజినీకాంత్, పల్లం రమేశ్, మాడిశెట్టి రాజు, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# అర్చకుడిని దూషించిన కాంగ్రెస్ కార్పొరేటర్



**వరంగల్ నవభూమి :** గోవిందరాజుస్వామి ఆలయ ప్రధానార్చకుడిని స్థానిక కార్పొరేటర్ అసభ్య పదజాలంతో దూషించారు. ఆదివారం ప్రారంభమైన ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి, నీశాదేవి సహిత గోవిందరాజస్వామి తిరుకళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న ఆలయ అనువంశీయ అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామిని అడ్డుకుంటూ మరో అర్చకుడితో కళ్యాణోత్సవాన్ని నిర్వహించాలని స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆదేశించడంతో అర్చకులు విస్తుపోయారు.కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న శ్రీనివాసస్వామిని దూషిస్తూ ఆలయంలోకి రాకుండా చేస్తానంటూ భక్తుల ముందరే బెదిరింపులకు పాల్పడడంతో ఒక్కసారిగా ఇరువురి మధ్య వాగ్వాదం మొదలయ్యింది. దీంతో ఆలయ అర్చకులు కలుగజేసుకొని ఇరువురిని శాంతింపజేసి, తిరుకళ్యాణోత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ అర్చకుడు శ్రీనివాసస్వామిని దూషించిన విషయంపైవ వారిని వివరణ కోరగా ఆలయ ఆవరణలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆలయ భూములు కబ్జాలకు గురువుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక మంత్రి కొండా సురేఖని కలిసి ఆలయ భూములను, విశిష్టతను కాపాడటానికి చర్యలు చేపట్టాలని కోరిన విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే గత అక్టోబర్ నెలలో కాళభైరవ ఉపాలయంలో పూజలు నిర్వహిస్తున్న తన సోదరుడిపై సైతం దాడికి పాల్పడినట్లు తెలిపారు. దాడి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటుగా పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేక కళ్యాణోత్సవంలో వ్యక్తిగత దూషణకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోరతామని అన్నారు.

# మక్క రైతుకు ధరాఘాతం



**నర్సంపేట, నవభూమి :** మక్క ధర రోజురోజుకూ తగ్గుతున్నది. ప్రభుత్వం కొనకపోవడం, మద్దతు ధర తక్కువగా ఉండడంతో రైతులు ప్రైవేటుకే విక్రయిస్తున్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో రెండు నెలల క్రితం క్వింటాల్‌కు రూ. 2350-2450 ఉండగా, ప్రస్తుతం రూ.200-250 వరకు తగ్గించారు. ఆరు గాలం శ్రమించి పంట తీసుకొస్తే వ్యాపారులు సిండికేటై ధర తగ్గిస్తున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2200 మాత్రమే ఉండగా, ప్రైవేట్ వ్యాపారులు రెండు నెలల క్రితం రూ. 2350 నుంచి రూ. 2450 ధర పెట్టి కొనుగోలు చేశారు. వారం రోజులుగా మద్దతు ధరకు మించి కొనడం లేదు. ప్రభుత్వ కొనుగోలుకు 4,5 రోజుల ప్రాసెస్ (ఆరబెట్టడం, తూర్పార బట్టడం, గన్నీ సంచులు నింపడం, టోకెన్లు, సీరియల్ నంబర్లు తదితర సమస్యలు) ఉంటుండడంతో అటువైపుగా రైతులు దృష్టి సారించడం లేదు.ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు ఏదో ఒక కూటుకు క్వింటాల్‌కు రూ. 2188 ధర చెల్లించి, మిగిలిన అన్నింటికి క్వింటాల్‌కు రూ. 2156లు చెల్లిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఈసారి 56,150 ఎకరాల్లో మక్కజొన్న పంట సాగు చేయగా, నెక్కొండ మండలంలో 13,450 ఎకరాలు, చెన్నారావుపేటలో 11,380, దుగ్గొండిలో 10,890, నల్లబెల్లిలో 9,880, నర్సంపేటలో 7,500, ఖానాపురం మండలంలో 3,050 ఎకరాల్లో రైతులు మక్కజొన్న పంట వేశారు.ఇబ్బందులు అనేకం..తేమ పేరుతో వ్యాపారులు రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. 14-15 శాతం కంటే ఎక్కువ మాయిశ్చరైజ్ వస్తేనే మక్కలను కొంటున్నారు. దీంతో రోజుల తరబడి మక్కలను ఆరబోసేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. మార్కెట్‌లో సరైన సౌకర్యాలు లేక అష్టక ష్టాలు పడుతున్నట్లు చెబుతున్నారు.వ్యాపారులు సరిగా రేటు పెట్టడం లేదు నేను మూడెకరాల్లో మక్కజొన్న సాగు చేశాను. మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులు మక్కలకు సరిగా రేటు పెట్టడం లేదు. ఏదో ఒక రాశికి కొంత రేటు పెట్టి మిగిలినవన్నీ తక్కువ ధరలకే కొంటున్నారు. మద్దతు ధర కూడా రావడం లేదు. రెండు నెలల ముందు మక్కలు చేతికి వస్తే ధరలు అనుకూలించేవి. ప్రస్తుతం ధర తగ్గింది.రాపాక మల్లయ్య, రైతు, అశోక్‌నగర్, ఖానాపురం సాగుకు పెరిగిన ఖర్చులు మక్కజొన్న సాగుకు ఖర్చులు బాగా పెరిగాయి. ఎకరం మక్కలు మిషన్ పట్టడానికి రూ. 2500, ఇరిసిన, ఎత్తిన కూలీ రూ.400 నుంచి రూ.450లు, మార్కెట్‌కు తరలించేందుకు రూ. 3 వేల వరకు ఖర్చులయ్యాయి. తీరా ప్రైవేటు వ్యాపారులు సరిగ్గా ధరలు పెట్టకపోవడంతో నష్టం జరుగుతోంది. వ్యాపారులు మద్దతు ధరకు మించి కొనుగోలు చేస్తే కొంత వరకు కలిసొచ్చేది.

# ఇసుక కాంట్రాక్టర్ అత్యుత్సాహం

**ఏటూరునాగారం, నవభూమి :** అనుమతి లేకుండా ఇసుక కాంట్రాక్టర్ గోదావరిలో రోడ్డు వేసేందుకు యత్నించగా గ్రామస్తులు అడ్డుకున్న వైనం ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరులో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. చెరుకూరుకు ఇసుక క్వారీ మంజూరవగా సద రు కాంట్రాక్టర్ నిబంధనలను తుంగలో తొక్కాడు. ముల్లకట్ట పంచాయితీ పరిధిలోని రాంపూర్ నుంచి చెరుకూరు గోదావరి ఒడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు శనివారం జేసీబీలు, డోజర్లతో పనులు చేపట్టాడు.విషయం తెలుసుకున్న రాంపూర్ గ్రామస్తులు ఒడ్డును చెరిపేసి గోదావరిలోకి యంత్రాలను పంపించారు. ఇసుక క్వారీ మంజూరైన విషయం వారికి తెలియదు. ఈ క్రమం లో తమకు తెలియకుండా గోదావరిలో తవ్వకాలు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసి వాహనాలను ఒడ్డుకు చేర్చా రు. కాగా, సాయంత్రం మళ్లీ యంత్రాలను గోదావరిలోకి దింపి సుమారు కిలోమీటర్ మేర రోడ్డు కోసం తవ్వకాలు చేపట్టగా అడ్డుకొని పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి ఇసుక క్వారీ అనుమతిపై ఆరా తీశారు.అయితే ఇక్కడ ఇసుక క్వారీకి ఎలాంటి అనుమతి లేదని ఆయన తేల్చి చెప్పారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందడంతో ఆర్ఐ గోదావరిలో రోడ్డుకోసం తవ్వకాలు చేపట్టిన ప్రదేశానికి వెళ్లి ఆరా తీశారు.గ్రామస్తులు డిమాండ్ చేశారు.